# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

ఆదివారం, జనవరి 19, 2025 | సంపుటి - 20 | సంచిక 109 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.










2

## కుంభమేళాకు పెరుగుతున్న భక్తజన తాకిడి

### దేశవిదేశీ భక్తుల రాకతో ప్రత్యేక ఆకర్షణ

ప్రయాగ్‌రాజ్ : కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోతోంది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే కనిపిస్తున్నాయి. రోజూ రెండుకోట్లకు తగ్గకుండా భక్తులు వస్తున్నట్లుగా అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నానాలు చేస్తున్నారు.



## ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసు

### సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు

2

కోల్‌కతా : దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చింది. అతడికి జనవరి 20న శిక్ష ఖరారు చేయనుంది.

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

## మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ

## తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ



సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

హైదరాబాద్ :

తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు.

మిగతా 2లో

## సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

### సింగపూర్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో చర్చలు

హైదరాబాద్ : సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి.

మిగతా 2లో

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

## ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ





న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది.

2లో



## పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాల : పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ను జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ జగిత్యాల జిల్లా పక్షాన జిల్లా విద్యాధికారి కే.రాముకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గాదె నర్సింగ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్ రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు పల్లెపాటి వేణుగోపాల్ రావు, అశఫేక్హుస్సేన్ ,శివకృష్ణ, ప్రవీణ్, సందీప్,మహేష్, వినోద్ మరియు టి ఎం టి యు,జిల్లా శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

### వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత

### లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే

### బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ

2లో

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

### జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ

### కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు



2

# రూ.3,500 కోట్ల పెట్టుబడి

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి



హైదరాబాద్ : తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందు కొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్ పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

### సీమాంతర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది

### పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్



ముంబయి : తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది.

మిగతా 2లో

# కుంభమేళాకు పెరుగుతున్న భక్తజన తాకిడి

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. నదీ స్నానం సర్వ పాప హరణం అని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. అందులోనూ పరమ పవిత్రమైన గంగా నది, తోడుగా యమున, అంతర్వాహినిగా సరస్వతి ఒకేచోట సంగమించే ప్రదేశంలో నదీ స్నానం ఆచరించడం జన్మజన్మల పాపాలను హరిస్తుందనేది హిందువుల విశ్వాసం. పైగా.. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఇది. ఇప్పుడు తప్పితే . మళ్లీ ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అందులోనూ, మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం రావడంతో.. వివిధ వర్గాలకు చెందిన 13 అఖాడాలు మహాకుంభమేళాకు వచ్చాయి. ఈ అఖాడాలు తెల్లవారుజామున 3 గంటలకు బ్రహ్మముహూర్తంలో అమృత స్నానాలు ప్రారంభించేస్తున్నారు. ఏరోజు కూడా కోటిన్నరకు తగ్గకుండా భక్తులు అమృత స్నానాలు ఆచరించినట్లు మహా కుంభమేళా అధికారులు ప్రకటించారు. దాదాపు 10 వేల ఎకరాల కుంభనగర్‌లో ఎటుచూసినా భక్తగణమే కనిపిస్తున్నారు. సంక్రాంతి తరువాత వచ్చే ఉత్తరాయణ పుణ్య తిథి.. ఫిబ్రవరి 3వ తేదీన వచ్చే వసంత పంచమి. ఆ రోజు కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విదేశీయుల గురించి. సామాన్యులు, సాధువులు, అఖాడాలతో కలిసి పుణ్యస్నానం ఆచరించేందుకు అమెరికా, యూరప్, ఇతర దేశాల నుంచి తరలి వస్తున్నారు. బహుశా తాము గత జన్మలో భారత్‌లో పుట్టి ఉంటామంటూ సగర్వంగా చెప్పుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయడం తమకు దక్కిన వరం అని సంబరపడిపోతున్నారు ఫారెనర్స్. పైగా.. ఏర్పాట్లు కూడా అంతే ఘనంగా చేసింది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం. ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంచనాలతో.. అంతకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేశారు. ఇక సంధ్యాసమయంలో త్రివేణీ సంగమం ఘాట్ వద్ద నదీమతల్లికి ఇచ్చే హారతుల్ని చూసేందుకు రెండు కళ్లూ చాలడం లేదు.

# ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలి హత్యాచార కేసు

గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించి, విచారిస్తోంది. దీనిలో భాగంగా ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. సామూహిక అత్యాచారం విషయాన్ని అభియోగ పత్రంలో ప్రస్తావించలేదు. ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ కేసులో ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్ ఛార్జి అభిజిత్ మండల్‌ను అరెస్టు చేసింది. సాక్ష్యాలు తారుమారుచేశారన్న ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. తర్వాత వారికి ప్రత్యేక న్యాయస్థానంలో బెయిల్ లభించింది. వారు అరెస్టయిన దగ్గరినుంచి 90 రోజుల్లో అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేయకపోవడంతో ఈ బెయిల్ లభించింది. ఇదిలా ఉంటే.. తీర్పు నేపథ్యంలో కోర్టు వద్ద భారీగా భద్రతాసిబ్బందిని మోహరించారు.

# హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం

### స్థలాలు అమ్మితే ఊరుకునేది లేదు

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరిక

హైదరాబాద్ : అడ్డగోలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు హౌసింగ్ బోర్డు భూములను అమ్మేందుకు రంగం సిద్ధం చేసిందని బిఆర్‌ఎస్ మండిపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం వేస్తున్నది. తద్వారా రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరించాలని లక్ష్యం పెట్టుకున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హౌసింగ్ బోర్డు స్థలాల అమ్మకాలపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. భూములను అమ్ముకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో హౌసింగ్ బోర్డును అభివృద్ధి చేశామన్నారు. 24 ఎకరాల హౌసింగ్ బోర్డు భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి కాపాడుకున్నామని చెప్పారు. ఆ భూములను అభివృద్ధి చేయడం మానేసిన కాగ్రెస్ ప్రభుత్వం.. భూములను అమ్మి హైదరాబాద్‌ను నాశనం చేస్తున్నదని విమర్శించారు. 6 గజాల నుంచి 30 గజాల వరకు వేలం నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం హౌసింగ్ బోర్డు స్థలాన్ని వదిలేయాలని చెప్పారు. ఈ నెల 24న జరుగనున్న వేలం పాటను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నది రేవంత్‌రెడ్డి సర్కారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ పరిధిలోని ఇండ్ల స్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం వేసి రూ.3,500 కోట్లకు పైగా నిధుల సమీకరణకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుంది. ఈ వేలం ద్వారా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) పరిధిలో మొత్తం 1,400కు పైగా ఓపెన్ ఎ÷-లాట్లు (100-500 చదరపు గజాల మధ్య), కరీంనగర్, ఖమ్మం, గద్వాల తదితరజిల్లాల్లో అమ్మకానికి సిద్ధం చేశారు. వీటితోపాటు ఇంకా పూర్తికాని 361 ఇండ్లు అమ్మకానికి పెట్టారు. పోచారం, బండ్లగూడ, నాగోల్ సమీపంలోని రాజీవ్ స్వగృహ గేటెడ్ టౌన్‌షిప్‌లు, జవహర్‌నగర్, గాజులరామారం తదితర ప్రాంతాల్లో ఇంకా అమ్ముడుపోని 700 ఎ÷-లాట్లను కాంగ్రెస్ సర్కారు అమ్మే ప్రయత్నం చేస్తున్నది. ఈ ఎ÷-లాట్లు 2007 నుంచి ఇప్పటివరకు అమ్ముపోకుండా ఉన్నాయి. 54 కేపీహెచ్‌బీ ఎ÷-లాట్లకు ఈ నెల 24న, గచ్చిబౌలి, బాలాజీనగర్, భరత్‌నగర్‌లోని ఏడు ఎ÷-లాట్లకు ఈ నెల 30న, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాలలోని 42 ఎ÷-లాట్లకు వచ్చేనెల 5న వేలం నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిగతా వాటికి ఫిబ్రవరిలో, మార్చిలో వేలం వేయనున్నట్టు తెలిసింది. ఆర్బీఐ నుంచి అప్పుచేసినా బండి నడవకపోవడంతో ఆర్థికలోటును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇండ్లస్థలాలు, అమ్ముడుపోని ఎ÷-లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నవంబర్ వరకు రాష్ట్ర ఆదాయం రూ.1.03 లక్షల కోట్లుగా ఉన్నది. నిరుడు ఇదే కాలంలో రూ.1.11 లక్షల కోట్లు వచ్చింది. నవంబర్ చివరి నాటికి మొత్తం ఆదాయం సుమారు రూ.1.41 లక్షల కోట్లు ఉండగా, వ్యయాలు రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈలోగా రూ.2,621 కోట్ల రుణాలు, చెల్లింపుల కోసం ఖర్చుచేశారు. దాంతో రాష్ట్రానికి రూ.14,288 కోట్ల ఆదాయ లోటు, రూ.37,850 కోట్ల ఆర్థిక లోటు ఏర్పడింది. ఈ లోటును స్థలాలు, ప్లాట్ల వేలం ద్వారా పూడ్చుకోవాలని భావిస్తున్నది.

# ముడా కుంభకోణం కేసు

న్యూఢిల్లీ : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై ఈడి దాడికి దిగింది. సిద్ధరామయ్య, ఇతరులకు చెందిన దాదాపు రూ.300 కోట్ల విలువైన 140 యూనిట్లకు పైగా స్థిరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడి తెలిపింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూ కేటాయింపుల్లో జరిగిన అవతవకలపై మనీలాండరింగ్ విచారణలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి ఈడి దాడికి దిగడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న వివధ వ్యక్తుల పేరిట రిజిస్టర్ అయినట్లు ఈడి ఓ ప్రకటనలో తెలిపింది.

# సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక అడుగు

హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ÷ూష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్-ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷-రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు.గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్‌ఎస్‌ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్నే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్‌ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్‌ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వేలో, జీహెచ్‌ఎంసీ పరిధిలో 22 లక్షల కుటుంబాల వివరాలను సేకరించింది. ఈ సర్వే అనంతరం కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో 83,285 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గుర్తించారు. ఇంటింటి సర్వేలో కూడా అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం తమ వివరాలను నమోదు చేసుకున్నారు. గతంలో కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడం, కార్డుల్లో మార్పులు చేసుకునే అవకాశాలు లేకపోవడంతో వేలాది మంది ప్రజలు కొత్త కార్డుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రాథమికంగా అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. నివేదిక తయారు చేసి, ఈ నెల 26వ తేదీ నాటికి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నారు. ఈ కొత్త పక్రియ ద్వారా రాష్ట్రంలోని అనేక మంది అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేయడంలో సహాయపడుతుంది.

# నదుల అనుసంధానంతోనే కరువు దూరం

### మైదుకూరు పర్యటనలో సిఎం చంద్రబాబు

కడప : నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడి అని చెప్పారు. గోదావరి నీటిని రాయలసీమకు తరలిస్తామని అన్నారు. కడప జిల్లా మైదుకూరులో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించారు. 'స్వేచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రెండు సంవత్సరాల్లో పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమ రైతులు మీసం తిప్పేలా చేస్తామని అన్నారు. బనకచర్లకు నీళ్లు తీసుకురావడం తన జీవితాశయమని ఉద్ఘాటించారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకు గోదావరి నీరు తీసుకువస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ÷ూను కూడా రాయలసీమ బిడ్డనే అని గుర్తుచేశారు. నదుల అనుసంధానంతోనే కరవు రహిత రాష్ట్రం సాధ్యమని తెలిపారు.కడప స్టీల్‌ఎ÷-లాంట్ కూడా పూర్తి చేస్తామన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిచేసి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ నెల చివర్లోనే వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని అన్నారు. గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందో అందరూ చూశారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన నాయకుడు అని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా మైదుకూరులో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగించారు. 'ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. తెలుగువారి ఆత్మగౌరవం. పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకం. ప్రభుత్వం అంటే పాలకులు కాదు.. సేవకులని చెప్పిన ఏకైక నాయకుడు. పేదవాళ్లకు పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్' అని చంద్రబాబు కొనియాడారు. 'ఈ నెలాఖరులో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొస్తాం. ఏ పని కావాలన్నా ఒక మెసేజ్ పెడితే చాలు. మీ సమస్యల పరిష్కారానికి ఆఫీసులకు వెళ్లే పని లేదు. మీ ముందుకే వచ్చి సమస్యలు పరిష్కరించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

### దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

హైదరాబాద్ : ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డర్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్‌ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్‌ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు.

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం

### ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

న్యూఢిల్లీ : వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి. మెర్క్యురీ, శని, నెప్ట్యూన్ సూర్యుడికి చాలా దగ్గరగా వెళ్లడంతో గ్రహాలు భూమిపైకి కనిపించడం తగ్గిపోతుంది. శుక్ర గ్రహం సైతం అంతగా కనిపించేందుకు ఛాన్స్ ఉండదు. బృహస్పతి, అంగారకుడు, యురేనస్ సైతం మాత్రమే కొద్దివారాల పాటు అలాగే ఉంటాయి.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

### వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ : ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పరిమెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు..

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18(ది క్రైమ్ న్యూస్):** అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం గూడూరు మండలం నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతుల కల్పన సామాజిక బాధ్యతగా గుర్తిస్తుంది

## - సింగరేణి జిఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కల్పనకు సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా గుర్తిస్తుందని సింగరేణి రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. శనివారం ఉదయం ఇక్కడి సింగరేణి ప్రభావిత గ్రామమైన పెంచికల్ పేట లో యాజమాన్యం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇటీవల జరిగిన వకిల్ పల్లి గనికి సంబంధించిన ప్రజా అభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాల పరిగణలోకి తీసుకుని, రేమేడియేషన్ మేషర్స్ క్రింద యాజమాన్యం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల పైనే కాకుండా, పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కల్పన పైన కూడా దృష్టి సారిస్తుందని తెలిపారు. ఆ మేరకే యాజమాన్యం ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిఎం కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, కాలనీ డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, గ్రామప్రజలు, పాల్గొన్నారు.






# ఉద్యమాన్ని అణచాలని చూస్తున్న మాలలు ఒంటరవుతారు

## - మాదిగల ఓట్లతోనే ఆ ముగ్గురికి పదవులు - లక్షడప్పులు - వెయ్యిగొంతులు సభకు తరలిరావాలి

## - మాదిగ నేతలు పల్లె సదానందం, మల్లారపు అరుణ్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాదిగ ఉపకులాల వర్గీకరణకోసం 30యేళ్ళుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందక్రిష్ణ మాదిగపై చేసిన వ్యాఖ్యలను సుమోటాగా తీసుకొని మాల నాయకులపై కేసులు నమోదు చేయాలని వివిధ పార్టీలకు చెందిన మాదిగ నేతలు మామిడిపల్లి బాపయ్య, పల్లె సదానందం, మలారపు అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాదిగ ఉపకులాల వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ల అమలు అధికారాలను ఆయా రాష్ట్రాలకు సుప్రీం కోర్టు అప్పగించిందని, అయినప్పటికీ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. మాదిగలు ఓట్లు వేయకపోతే తండ్రి, కొడుకు, బాబాయి గెలిచేవాడా అని ప్రశ్నించారు. మందక్రిష్ణ చేస్తున్న న్యాయపోరాటాని రాష్ట్రంలోని అన్ని బిసి, ఇతర సంఘాలు మద్దతుగా నిలిచాయని, వర్గీకరణను అడ్డుకుంటే మాలలు ఒంటరివారవుతారని, సమాజం నుండి వెలివేయబడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంద్రిష్ణ ప్రాణాలకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 21న పెద్దపల్లికి మందక్రిష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలలోని మాదిగ నేతలు తరలిరావాలని వారుపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వడకాపురం ఆనంద్, కుక్క వంశీ, కట్కూరి సందీప్, బండ కరుణాకర్, చిలుముల కుమార్, సిందే శివసాయి, బొంకురి సాగర్, చిప్పకుర్తి సతీష్, కీసరి రాజేష్, తదితులు పాల్గొన్నారు.

# ఎరుకల సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు లోకిని రాజు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో శనివారం ఎరుకల ఆత్మగౌరవ సభ అంగడి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎరుకల సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లోకిని రాజు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన మమ్మల్ని మా కులస్తులకు ఏం చేయడం లేదని మాకు కూడా అందరిలాగా మమ్మల్ని మాకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మమ్మల్ని కూడా గుర్తించాలి కోరారు.. మా కులస్తులు సుమారు 8 లక్షల మంది ఉన్నారని తిర కులస్తులను పోల్చుకుంటే మేమే విద్యా ఉద్యోగ వాటికి చాలా వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. ఈ ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు హాజరై ఎరుకల కులస్తులను ఉద్దేశించి మాట్లాడారు. సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని మీకు ఎరుకల సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసే దిశగా నేను కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు మండల ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి..

## - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనవరి.18(ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం నెల్లికుదురు మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వే ను స్వయంగా పరిశీలించారు. సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.... వ్యక్తి మృతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లికి చెందిన గోలి చంద్రారెడ్డి(59)అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై పొలం నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళుతున్న కారు అతివేగంగా ఢీకొట్టగా చంద్రారెడ్డి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం విన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి మృతుడి భార్య గోలి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్ఐ వివేక్ తెలిపారు.

# సిసి రోడ్‌కు మాజీ జెడ్పీటీసీ శంకుస్థాపన




**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్ పల్లిలో మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్ నిర్మాణ పనులను టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్‌శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మెట్ పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టే మధు, అసెంబ్లీ యూత్ వైస్ ప్రెసిడెంట్ షారుఖ్, సీనియర్ నాయకులు గట్టయ్య, పోచయ్య లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో కొత్త బస్ డిపో బస్ స్టేషన్ నిర్మాణం

## - బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి

## - పట్టుబట్టి బస్ డిపో సాధించిన స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు హర్షం వ్యక్తం చేస్తున్న పెద్దపల్లి ప్రజానీకం


CONSTRUCTION OF NEW BUS DEPOTS, BUS STATIONS AND EXPANSION OF BUS STATION

| Sl. No. | Name of Work | Cost |
| --- | --- | --- |
| 1. | New Bus Depot at Peddapally, Peddapally Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24.<br>b) G.O. No. 915, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 11.70 Cr. |
| 2. | New Bus Depot at Eturunagaram, Mulugu Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 910/M(T&BCW)/2024, dt. 16.08.24.<br>b) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24.<br>c) G.O. No. 916, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 6.28 Cr. |
| 3. | New Bus Station at Mulugu, Mulugu Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 908/M(T&BCW)/2024, dt. 16.08.24.<br>b) Hon'ble Minister for Transport Note No. 1428/M(T&BCW)/2024, dt. 22.11.24. | Rs. 5.11 Cr. |
| 4. | New Bus Station at Huzurnagar, Suryapet Dist.<br>Inspection of Huzurnagar Bus Station on 06.12.2024 by the Hon'ble Minister for Transport & BC Welfare, Hon'ble Minister for Irrigation and Hon'ble Minister for Agriculture and instructions given for construction of new Bus Station. | Rs. 3.75 Cr. |

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశంలో కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది.పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి నియోజకవర్గంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ జీవో నంబర్ 915 ద్వారా రాష్ట్ర ఆర్టీసీ బోర్డు అనుమతులు జారీ చేసింది.బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.పెద్దపల్లి ప్రాంత చిరకాల స్వప్నం అయిన బస్సు డిపో పట్టుబట్టి మంజూరు చేపించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారి పట్ల పెద్దపల్లి ప్రజానీకం హర్షం వ్యక్తపరుస్తున్నారు.పెద్దపల్లి నూతన బస్సు డిపోకు రూ. 11.70 కోట్లను మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, బస్సు డిపో మంజూరు కు సహాయ సహకారాలు అందించిన జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## మంచుగడ్డలా కరిగిపోతున్న విపక్షాల ఐక్యత !

విపక్షాలు ఉమ్మడిగా ప్రజల సమస్యలపై పోరాడడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. పార్లమెంట్ గత శీతాకా సమావేశాల్లో అర్థం లేని చర్చతో అర్థాంతరంగా ముగించేలా చేశారు. రేపటి బడ్జెట్ సమావేశాలు కూడా ఇంతకన్నా గొప్పగా ఉంటాయనుకోవడం భ్రమే. ఎందుకంటే విపక్షాలు ఒక ఎజెండాతో పోతున్నాయి. అధికారపక్షం మరో ఎజెండాతో వస్తోంది. ఈ క్రమంలో అసలు ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ అధికార పక్షం వాటిని పక్కకు పోయేలా చేస్తోంది. చర్చకు రాకుండా చేస్తోంది. ఈ క్రమంలో అధికార పక్షాన్ని నిలదీసే శక్తియుక్తులు విపక్షాల్లో కనిపించడం లేదు. కేవలం రచ్చ చేయడం, వాకౌట్ చేయడం, పార్లమెంట్ ముందు ధర్నా చేయడమే తమ పోరాటంగా మలచు కుంటున్నారు. అందరి లక్ష్యం అధికారమే తప్ప..దేశం, ప్రజలు అన్న ఎజెండా కనిపించడం లేదు. బహుశా ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి భారతదేశంలో మునుపెన్నడూ లేదు. ప్రజలను పట్టించుకోని పాలకులు, ప్రతిపక్షాలను చూస్తున్నాం. ప్రతిపక్షమంటే విమర్శలు చేయడం, పాలకపక్షం అంటే అధికారాన్ని తనివితీరా అనుభవించడం అన్నది రూఢి చేసుకున్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌తో విపక్షాలను ఐక్యం చేసినా అది బలంగా ముందుకు సాగలేక పోతోంది. గత పదేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తీరు చూస్తుంటే ఇది అర్థం చేసుకోవచ్చు. ప్రధాన సమస్యవేవీ చర్చించవడం లేదు. ద్రవ్యోల్బణం, రూపాయి పతనం, ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటివి ఎన్నో సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. నిజానికి పాలకపక్షం గట్టిగా ఉంటే అధికారపక్షం భయంగా ఉంటుంది. నిర్ణయాలు తీసుకునే ముందు జాగ్రత్త వహిస్తుంది. అయితే మోడీ అధికారం చేపట్టాక ఆయనకు అన్నీ కలసి వస్తున్నాయి. గట్టిగా విపక్షం లేకుండా పోయింది. విపక్షం ఉన్నా నిలదీయలేదన్న భరోసా దక్కింది. అసలు పార్లమెంట్‌కు వచ్చి గట్టిగా నిలబడి సమాధానం చెప్పే అవకాశం కూడా మోడీ కల్పించుకోవడం లేదు. పార్లమెంట్ సమావేశాల సమయంలో మోడీ ఎప్పుడూ కనిపించడం లేదు. ఇక ఏదైనా సమస్య లేవనెత్తితే ఎదురుదాడి రాజకీయాలతో సరిపుచ్చు తున్నారు. ఇలా దేశం అంటే పాలకులు,ప్రతిపక్షం అన్న విధంగా మారింది. ప్రజలు, వారి సమస్యలు, దేశం గాలికి ఎగిరిపోయింది. ఈ క్రమంలో విపక్షాల మధ్య ఐక్యత కూడా ఐసుగడ్డలా కరిగిపోతోంది. ఢిల్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి కనిపించడం లేదు. పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి అని ప్రధాన పార్టీల నేతలు ఇప్పటికే వ్యాఖ్యానించారు. కాబట్టి ఇకముందు కూటమి అన్నది ఉండదు. మొత్తంగా ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్దాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే గొప్ప. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా నితీశ్ మోడీ చంకలో చేరడంతో కూటమిలో కాంగ్రెస్ పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవా లన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టుల పాత్ర కూడా అంతంతమాత్రమే. ఏచూరి మరణంతో అదికూఆడా లేకుండా పోయింది. బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్దాంతంగా లెఫ్ట్ పార్టీల నేతలు ఎంచుకున్నారు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ వామపక్షాలు కనుమరుగు అవుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పొత్తులో ఒక్క అసెంబ్లీ సీటు గెలిచారు. ఎపిలో అలాంటి అవకాశం కూడా లేదు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు కాలం చెల్లింది. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం లేకుండా పోయింద. ఆమ్ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినా...లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఒంటరి పోరాటానికే సిద్దమయ్యారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, మమతా బెనర్జీలు మద్దతు పలికారు. ఢిల్లీలో కాంగ్రెస్ కన్నా ఆప్ బలంగా ఉందన్న వాదనను వీరు తీసుకునివచ్చారు. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే అఖిలేశ్ వ్యవహరించారు. మధ్యప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమవుతున్నాయి. జమ్మూకశ్మీర్÷–లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు దిగారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోంది. పదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్ఆద్మీ పార్టీకి మధ్యే అన్నట్లుగా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోటీకి సిద్ధమైంది. ఇదో రకంగా ఆప్‌ను దెబ్బతీసే చర్యగానే చూడాలి. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిం దని ఆయన ప్రకటిం చారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. అయితే కూటమి కట్టడం వల్ల మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు లాభించిందనే చెప్పాలి. అవసానదశలో ఉన్న ఆ పార్టీ విపక్ష స్థాయికి ఎదిగింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతి రేకంగా అన్ని పార్టీలు కూటమి నుంచి వైదొలిగినా కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదు. కుటుంబం లోని ముగ్గురు సభ్యులు పార్లమెంటులో ప్రవేశించారు. ఇలా అన్ని పార్టీలు కుటుంబపార్టీలుగా మారాయి. కాబట్టి ప్రజలకన్నా కుటుంబ సమస్యలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్లమెంటులో సమస్యలపై చర్చ కూడా అందుకే మొక్కుబడిగా సాగు తున్నాయి. విపక్షాల అనైక్యతను మోడీ తనకు అనుకూలంగా మలచుకుని మూడోసారి ప్రధానిగా దేశాన్ని ఏలుతున్నారు. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కూడా మోడీని నిలదీసే విషయంలో ముందుకు రారని తేలిపోయింది. మొత్తంగా అధికార పక్షాన్ని గట్టిగా నిలదీసే విపక్షం దేశం లేకపోవడం ప్రజల దౌర్భాగ్యం కాక మరోటి కాదు.

# పాతకార్డులపై అమాత్యుల్లో భయమెందుకు?




### అనర్హులను తొలగించడంలో మీనమేషాలెందుకు
### అర్హులకే కార్డులు అందాలి..బియ్యం ధరలు పెంచాలి
### అప్పడే దుబారాకు కళ్లెం వేయగలం

హైదరాబాద్ : నకిలీ రేషన్ కార్డులను ఎత్తేయడంలోనూ..బియ్యం ధరలు పెంచడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. దుబారా తగ్గించుకుంటే తప్ప అప్పులు కట్టలేని దుస్థితి ఉంది. ఈక్రమంలో ఒక్కో పథకాన్ని సమీక్షించుకుని ముందుకు సాగాల్సి ఉంది. కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చే క్రమంలో పాతవి తొలగించడం లేదని పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. పాతకార్డులు తొలగిస్తే ఎక్కడ తమ ఓటుబ్యాంక్ గల్లంతు అవుతుందో అన్న భయం నేతలను వెన్నాడుతోంది. నిజానికి పాత కార్డుల్లో అనర్హులను తొలగించాల్సిందే. దీనికి ధైర్యంగా ప్రకటన చేయాలి. ఇందులో తప్పులేదు. అలాగే అనర్హులకు కార్డులు ఇచ్చి బియ్యం ఇవ్వడం అన్నది దుబారా కిందకే వస్తుంది. అలాగే 2025లో కూడా ఇంకా రూపాయికే కిలో బియ్యం ఇవ్వాలన్న ఆలోచన కూడా దుర్మార్గమైనదే. ఈ రెంటినీ సమీక్షించకుంటే ఖజానాకు బొక్క పడుతూనే ఉంటుంది. ఇకపోతే చాలామంది అర్హులు కార్డులకోసం గత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్నారు. ప్రజల సుదీర్ఘ ఎదురుచూపులకు తెరపడనుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో కొత్త రేషన్‌కార్డులు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పౌరసరఫరాలశాఖ అనేక వడపోతల అనంతరం జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఏ చిన్న పథకం పొందాలన్నా ముందుగా అడిగేది రేషన్‌కార్డే. పేదలకు గుర్తింపు కార్డుగా మారిన రేషన్ కార్డులను దాదాపు దశాబ్దకాలం పాటు కేసీఆర్ సర్కార్ అందజేయలేదు. ఎప్పుడు అడిగినా ఇదిగో, అదిగో అంటూ కాలం వెళ్లదీసారు. తప్ప...తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కసారే ఒక్కసారి కూడా పూర్తిస్థాయిలో పేదలకు రేషన్‌కార్డులు అందలేదు. అన్ని అర్హతలు ఉండి కూడా రేషన్‌కార్డు లేక ఎందరో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆఖరికి ఆస్పత్రుల్లో చికిత్స పొందడానికి కూడా రేషన్‌కార్డే ప్రమాణికంగా ఉండటంతో పేదప్రజలు రేషన్ కార్డుల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ పేదల నిరీక్షణ ఫలించింది. కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులను అందజేస్తోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకురానున్న ఐదు గ్యారెంటీలు అమలు చేయాలంటే ముందుగా అర్హులను గుర్తించాలి. ఆవిధమైన అర్హుల గుర్తింపు కోసమే ముందుగా రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఇటీవలే నిర్వహించిన ఇంటింటి సర్వేతోపాటు... ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం వివరాలు సేకరించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 6.68 లక్షల కుటుంబాలు రేషన్ కార్డులకు అర్హమైనవిగా గుర్తించారు. ఈ జాబితాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి ఈనెల 20 నుంచి 24 వరకు గ్రామసభలు, బస్తీ సభలు నిర్వహించనున్నారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత తుది జాబితా ఖరారు చేయనున్నారు. జిల్లా కలెక్టర్లు ఖారారు చేసిన జాబితా ప్రకారం పౌరసరఫరాల శాఖ కార్డులను మంజూరు చేయనుంది. జనవరి 26వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదుగ్యారెంటీలైన ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్, ఫీజు రియింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డే ఆధారం. అందుకే రేషన్‌కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. గతంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించగా....ఇప్పుడు మాత్రం ఇటీవల నిర్వహించిన సమగ్ర సర్వే నుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కావాలన్నవారి వివరాలు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకునేవారి వివరాలను వడబోశారు. అన్ని అర్హతలు పరిశీలించిన తర్వాత 6,68,309 కుటుంబాలకు కొత్త కార్డులు అందజేయాలని నిర్ణయించారు. గ్రామసభల అనంతరం కొత్త కార్డులు జారీ చేయనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యధికంగా 83 వేల285 మంది అర్హులు ఉండగా...వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల647 కుటుంబాలు ఉన్నాయి. ప్రస్తుతానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన లేఖలనే కార్డులుగా అందజేస్తారు. కొంతకాలం తర్వాత పాతవారికి, కొత్తవారికి కలిపి కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నారు. అయితే ఎప్పటికైనా అర్హులను గుర్తించడం ముఖ్యం. అర్హులకే బియ్యం లేదా ఇతర పథకాలు అందాలి. అలాగే బియ్యం ధరలను కనీసం పది రూపాయలైనా చేయాల్సిందే.

## అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో నిందితుడి గుర్తింపు

హైదరాబాద్ : హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, చత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

## మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

### మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్
### ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం

హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులై ఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరిస్తుంది. అర్హురాలైన ప్రతి మహిళలకూ సభ్యత్వం కల్పించి పథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు.


## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

### సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

అమరావతి : ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు. గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్ధత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఇంద్రయాగం నందవ్రజం ఆగమాగం

శుక ఉవాచ.. పరీక్షిన్మహారాజా! గోకులంలో నందాది వృద్ధ గోపకులు ఇంద్ర యాగానికి సిద్ధపడటం చూచి సర్వజ్ఞుడైన శౌరి వారిని ఇలా ప్రశ్నించి వారించాడు– ‘నాన్నగారూ! మీరీ జన్నాన్ని (యాగాన్ని) పరిపాటిగా– పరం పరగా వస్తున్న ఆచారంగా భావించి చేస్తున్నారా లేక యాగ రహస్యం తెలిసి ఆచరిస్తున్నారా? దీనికి, ‘పుత్రకామేష్టి’వలన పుత్రప్రాప్తి వలె దృష్ట– ఐహిక ఫలమా లేక జ్యోతిష్టోమానికి స్వర్గప్రాప్తి వలె అదృష్ట ఆముష్మిక– లోకాంతర ఫలమా? శాస్త్రవిధి విధానం తెలిసి చేస్తేనే కర్మలు ఫలిస్తాయి. తెలియక చేస్తే ఫలించవు కదా! మీ ఉద్దేశం నాకు చెప్పండి’. ‘ఇంత చిన్నవాని మాటలు ఎంతలేసి పెద్దవో’ అంటూ చెంతనున్న వారంతా ఒకింత వింతగా చూచారు. రాజా! గడుసరి కొడుకు గోవిందునికి తండ్రి నందుడు ముక్తసరిగా ఇలా సమాధాన మిచ్చాడు.. ‘కుమారా! ఇది పరంపరగా వస్తున్న ఆచారమే. ఇంద్ర యాగం చేస్తే దేవేంద్రుడు సంతసించి నిరంతర వర్షధారలు కురిపిస్తాడు. అంత పాడిపంటలు మరింతగా పెరుగుతాయి. మన జీవితాలు సుఖవంతాలవుతాయి’. జనకుని పలుకులు విని జనార్దనుడు బాల ముకుందుడు సునాసీరు– ఇంద్రునికి కినుక చాల హెచ్చునట్లు నందునితో ఇలా అన్నాడు.. తండ్రీ! కర్మ చేతనే ప్రాణి వర్గానికి జన్మ, వృద్ధి, క్షయాలు. కర్మలే జీవుల సుఖదుఃఖాలకు కారణం. కర్తకు వాని కర్మలే తగిన ఫలాలను ప్రసాదిస్తూండగా మధ్యలో ఈశ్వరుని– ఇంద్రుని ప్రసక్తి ఎందుకు? ఆ ఈశ్వరుడు కూడా కర్మ చేసిన వానికే ఫలమిస్తాడు కాని, ఏ కర్మా చేయని వానికి ఏమీ ఇవ్వడు కదా! కర్మఫలాలను ఏ ధర్మదేవతా తప్పించలేదుగా! జీవునికి కర్మమే దైవతం. ‘తస్మై నమః కర్మణే’– అతడు కర్మనే దైవంగా భావించి సంభావించాలి– ఆరాధించాలి. కర్మల, ఆయా ఫలాల మర్మ– రహస్యమిలా ఉండగా నడుమ బిడౌజుని– అమరేంద్రుని ప్రమేయం ఏముంది? కనుక, అతనికి కినుక పూనవలసిన పని లేనేలేదు.



ఆధ్యాత్మికం

# నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని గుర్తించి వినియోగించుకోవాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని గుర్తించి వినియోగించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. యాంటి థెఫ్ట్ అలారం లాక్ ఫర్ హెూం స్మార్ట్ సెన్సార్ అండ్ మ్యాగ్నెటిక్ యాంటి థెఫ్ట్ అలారం ఫర్ డోర్స్ అండ్ విండోస్‌పై ప్రజలకు శనివారం అవగాహన కల్పించి, నేరాల నియంత్రణ కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపు చేయవచ్చని సిపి తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉందని, చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటి వరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాయని, అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుందని, సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకమని తెలిపాసరు. అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుందని, తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించు కుంటాడని తెలిపారు. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా యాంటి థెఫ్ట్ అలారం లాక్ ఫర్ హెూం స్మార్ట్ సెన్సార్ అండ్ మ్యాగ్నెటిక్ యాంటి థెఫ్ట్ అలారం ఫర్ డోర్స్ అండ్ విండోస్ పరికరాల సేవలను ఉపయోగించుకోవాలని, తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నంను విరమించుకునేలా ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేయడం జరుగుతుందని అన్నారు. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలని, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయని, మీరు మీ ఇంటిలోని అన్ని డోర్‌లకు, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చని, అదేవిధంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరీలు లభిస్తాయని, దీనిని ఎలా ఉపయోగించాలనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుండి 110 వరకు డీబీతో మోగుతుందని, చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుందని, దీంతో ఎవరైనా లాక్, డోర్, విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారంలు అందుబాటులో ఉన్నాయి. ధర కంపెనీని బట్టి రూ.300 నుంచి రూ.500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుక..





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18(ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకను శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యుడు సుతారపు వెంకటనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ కన్వినర్ కోండపల్లి రామచందర్ రావు తోలత పార్టీ జండా ను ఆవిష్కరించి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. పేద ప్రజల కోసం పార్టీ ని స్థాపించి 9 నెలల లోనె అధికారం చేపట్టి 2 బియ్యం, ఇండ్లు,జనతా వస్త్రాలు, స్త్రీ లకు ఆస్తిలో సమాన హక్కు, మాండలిక వ్యవస్థ, పటేల్ పట్వారీ ల రద్దు లాంటి నిర్ణయాలు చెపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వారికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం టి ఆర్ స్ యువ నాయకుడు దోంతు నరేశ్ కు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సుతారపు వెంకట నారాయణ మాట్లాడుతూ... ఎన్ టి ఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు.భూక్య సునిత మంగీలాల్ టిడిపి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు మాట్లాడుతూ.. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు,స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్నకే దక్కుతుందని అన్నారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పిట్టల రాము, మాజీకోండపల్లి రామచంద్రమ్మ, మాజీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రంజిత్,పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి,రాజన్న,సైదులు, రాంమూర్తి, బద్రు, రాము, జగ్గయ్య, వెంకన్న లు పాల్గొన్నారు.

# నేడే గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పై గౌడ సంఘ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఏజెన్సీ గౌడ కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఉమ్మగాని సత్యం మండ రాజన్న తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ లను భారత రాజ్యాంగం ఎస్టీ లుగా గుర్తించినప్పటికీ ప్రభుత్వం, అధికారులు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ఆరోపించారు.అంతేకాకుండా రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో గౌడ ల జీవనాధారమైన కల్లు గీత వృత్తిని సైతం చేసుకోకుండా వారు జీవించే హక్కులకు భంగం కలిగిస్తూ సహకార సంఘాలను, సొసైటీలను రద్దు చేశారని అన్నారు.వీటితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సైతం ఏజెన్సీ గౌడ లకు, వారి కుటుంబాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఏజెన్సీ గౌడ కుల పరిరక్షణ కమిటీ నిర్వహిస్తున్న సదస్సులు, సమావేశాల్లో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కావున గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.





# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు.. ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!



మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు.. ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉంగాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంధులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్‌లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన 368 మంది లబ్ధిదారులకు (?1,012,7500 /- )1 కోటి 12 లక్షల 7 వేల 500 /- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం ఆనందదాయకమైన అంశమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని తేల్చి చెప్పారు. ఉదాహరణకు ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీయా లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఉచితంగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు మంజూరు చేశారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన





సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజ్ కుమార్, నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కడర్ల శ్రీనివాస్, సమా రాజేశ్వర్ రెడ్డి, సందనావేణి రాజేందర్, చిలుక సతీష్, భూతగడ్డ సంపత్, ధరవేనా నర్సింగ్ యాదవ్, కూర మల్లరెడ్డి కొమ్ము పోచలు,తులా మనోహర్ రావు పట్టణ కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు, మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించాలి

## - సేవా సమితి అధ్యక్షురాలు బి. వనజ

**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** మహిళలు స్వయంకృషితో ఆర్థిక స్థిరత్వం సాధించాలని సింగరేణి రామగుండం రెండవ ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి వనజా వెంకటయ్య అన్నారు. శనివారం ఉదయం గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యూట్ బ్యాగుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, స్వయం ఉపాధులను ఎంచుకొని తమ కాళ్ళపై తాము నిలబడి మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. సింగరేణి యాజమాన్యం సహకారంతో సేవా సమితి చేపట్టిన శిక్షణా శిబిరంలో జూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొంది, స్వయం ఉపాధికి పునాది వేసుకోవాలని సూచించారు. ఇక ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతూ.. ఈ వృత్తి విద్య శిక్షణ ద్వారా తయారు చేసిన ఉత్పత్తులతో, చిన్న చిన్న పరిశ్రమలను



స్థాపించాలని, అందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం మహిళలు ఆర్థికంగా స్టిరపడేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం ఏం.రాముడు, శ్రీమతి లీలావతి రాముడు, గ్రామ కార్యదర్శి డిజిఎం పర్సనల్ %ం% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, కాలనీ డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు, మహిళలు పాల్గొన్నారు.



# జర్నలిస్టు నముండ్ల శ్రీనివాస్‌ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే,

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ప్రాంతానికి చెందిన ప్రజాలక్ష్యం తెలుగు దినపత్రిక రిపోర్టర్ నముండ్ల శ్రీనివాస్ ను మాజీ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ శనివారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి నముండ్ల రాజమ్మ అనారోగ్యంతో జనవరి 11న పరమపదించినారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చందర్ శ్రీనివాస్ స్వగ్రామం సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ (రేగడి మద్దికుంట) గ్రామంలోని అతని నివాసం లో కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ శ్రీనివాస్ తల్లి రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు. శ్రీనివాస్ తల్లి రాజమ్మ మరణించడం తీరని లోటు అని ఆయన అన్నారు. కాగా శ్రీనివాస్ తో పాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.



# వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

# ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.

# శివ చరణ్ రెడ్డిని కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



**మానకొండూర్( ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాష్ట్ర అద్యక్షుడిగా విజయం సాధించిన జక్కిడి శివ చరణ్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.... జిల్లాలో యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు గుర్రం వాసు, మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి తది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు, 29వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లి పట్టణంలోని, అయ్యప్ప గుడి చౌరస్తాలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో, అభిమాన సంఘం నాయకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు గొప్ప నాయకులని, బడుగు బలహీన వర్గాల, సామాజిక నాయకులు, సినీ ప్రపంచంలో, పాత్రలకు జీవం పోసిన, మహా నాయకులు, స్వర్గీయ ఎన్టీఆర్, శ్రీరాముడు గా, శ్రీకృష్ణుడుగా, దుర్యోధనుడిగా,కర్ణుడుగా, పౌరాణిక పాత్రలతో పాటు, జానపద చిత్రాలతో, ప్రజలను చైతన్యవంతులుగా చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. సామాజిక చిత్రాలు, అనేక పాత్రలు చేసినా గొప్ప నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ కు, కేంద్ర ప్రభుత్వం, భారతరత్న బిరుదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు ఇండ్లు, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, బడుగు బలహీన వర్గాలకు, 33 శాతం రిజర్వేషన్లు, మహిళలకు, తండ్రి ఆస్తిలో హక్కు, అనేక పథకాల ప్రవేశపెట్టిన మహా నాయకుడు అని, మద్యపానం సంపూర్ణంగా నిషేధించిన ప్రభుత్వం, అనేక పథకాలు ప్రవేశపెట్టి, ప్రజల నాడుల్లో నిలిచిన గొప్ప నాయకులు నందమూరి తారక రామారావు గారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్, భూత గడ్డ సంపత్, రంగాపురం మాజీ సర్పంచ్, కలవన మహేందర్, భీమోజు సురేందర్, బొడ్డుపల్లి అశోక్, తాళ్ల కళ్యాణ్, కొప్పుల మురళి, జాపతి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు తపస్ మద్దతు

## - భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటన



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణాలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ప్రకటించింది. ఈ మేరకు శనివారం భాగ్యనగరంలోని హయత్ నగరులో రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరింనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ నియోజవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డికి, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి గెలుపు కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై చట్టసభల్లో బలంగా మాట్లాడగలిగే సత్తా కేవలం బిజెపి అభ్యర్థులకే ఉందన్నారు. తమకు మద్దతు ప్రకటించిన తపస్ నాయకులకు ముగ్గురు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏబీఆర్ ఎస్ ఎం ప్రతినిధులు లక్ష్మణ్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు కబ్జాదారుల నుండి కాపాడండి ...

## - ఎమ్మార్వో కు వెంకటేశ్వరపల్లి గ్రామస్తుల వినతి...



**జమ్మికుంట జనవరి 18 (ది క్రైమ్ న్యూస్):** కోరపల్లి వెంకటేశ్వర పల్లె గ్రామంలోని పేద దళితుల భూమి అన్యాయంగా అక్రమంగా గతంలోని సాధాబాయినామా ధరణి వచ్చిన క్రమంలో అక్రమంగా 13 బి లు సృష్టించి దాదాపు 20 నుండి 30 ఎకరాల భూమిని ఓ వ్యక్తి తాను 20 సంవత్సరాలు నుండి ఇదే పనిగా పెట్టుకొని పేదల భూములను వారి తెలియకుండా 13 బీ లు తయారుచేసి ఇన్ని రోజులు ఈ అక్రమ పట్టాల ద్వారా రైతుబంధు పొందుతూ ఇదే భూములను రియల్ ఎస్టేట్లో వ్యాపారులకు అమ్మే పనిగా పెట్టుకొని పేద దళితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని వారు ఆరోపించారు. కోరపల్లి వెంకటేశ్వర పల్లెలోని దళితులు కాయ కష్టం చేసి గతంలో దొరలు భూస్వాముల దగ్గర నుండి కొనుగోలు చేసి వీళ్ళు పట్టా ఎలా చేసుకోవాలో తెలియక కేవలం భూమి పై పంట పండించుకొని జీవనం కొనసాగిస్తున్నారు తాను తెలివిగా అధికారులను మచ్చిక చేసుకుని గతంలో ఏవైతే వ్యవసాయ భూములు ఆన్లైన్ కాకుండా పట్టాలు కాకుండా ఉన్నాయో వాటినే తన పనిగా పెట్టుకొని అనేక చోట్ల భూములను తనపై తన కుటుంబ సభ్యులపై అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇట్టి భూములను చేతులు మారుస్తూ వ్యవహరిస్తున్నాడు అని దీని విషయంపై స్థానిక జమ్మికుంట తహసిల్దార్ కు గ్రామస్తులు కలిసి ఒక వినతి పత్రం ఇచ్చారు.

# అర్హులకు నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి ..

## - 30వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు



**హుజురాబాద్ జనవరి 18 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డు విద్యానగర్ - గాంధీనగర్ లోని కాలనీలో నివసించే అర్హులైన ప్రతి ఒక్కరికి, నిరుపేదలకు నూతన రేషన్ కార్డులు, అలాగే కాలనీలో ఖాళీ స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు, ఏమీ లేని ఇల్లు కిరాయి ఉండే నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి గాని, లేక గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హుజురాబాద్ ప్రాంతంలోని సిర్సపల్లి రోడ్డు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూములు, ఖాళీ ఇంటి స్థలాలు కేటాయించాలని 30 వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో ఇంటి ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందని, దీనితో కొంతమంది ఇంటి ఖాళీ స్థలం ఉన్నవారు దరఖాస్తులు చేసుకోగా ఇంటి ఖాళీ స్థలం లేని నిరుపేదలు దరఖాస్తులోని ఇందిరమ్మ ఇల్లు పథకం షెడ్యూల్ కాలంలో మార్క్ పెట్టలేదు. దీనితో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేసే అధికారులు మార్కు చేయని నిరుపేదల ఇండ్లలో సర్వే చేయలేదని, ఇంటి ఖాళి స్థలం లేని నిరుపేదలు దిగులుతో ఉన్నారని అన్నారు. కాబట్టి ఖాళీ స్థలం లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యమిచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి గాని, లేదా గతంలో కట్టిన డబుల్ బెడ్ రూములు కేటాయించిన తర్వాతనే మిగతా ఇంటి ఖాళీ స్థలం ఉన్న వారి గురించి ప్రభుత్వం ఆలోచించాలని, అలాగే కుల గణన సర్వే ద్వారా నూతన రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం తెలిపినప్పటికి కుల గణన సర్వే సమయంలో కొంతమంది ఆయా ప్రాంతాలలో లేక ఇతర పనుల నిమిత్తం వారు ఇతర ప్రదేశాలకు పోవడం ద్వారా కొంత మంది సర్వేలో పాల్గొనలేకపోయారని అన్నారు. కాబట్టి సర్వేలో పాల్గొనని వారిని కూడా మళ్లీ సర్వే చేసి అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా మంత్రులను, ప్రజా ప్రతినిధులను, అధికారులను అభ్యర్థించారు.

# ఇంటర్నెట్ సేవలను పరిశీలించిన టీ ఫైబర్ ఎండి వేణు ప్రసాద్





**ముత్తారం.జనవరి.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెల ఇంటింటికి ఇంటర్ నెట్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసింది.అందులో భాగంగా శనివారం టీ ఫైబర్ ఎండి వేణు ప్రసాద్ అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని సందర్శించి ఇంటర్నెట్ కనెక్షన్ పనులు, నాణ్యత లోపాలు వివిధ సమస్యల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి ఆన్లైన్ తరగతులు ఎలా జరుగుతున్నాయో విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గం ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని ప్రత్యేకంగా తీసుకోవడం జరిగిందన్నారు.త్వరలో గ్రామంలో అంతరాయం లేకుండా ఇంటర్నెట్ సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారి ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ముత్తారం.జనవరి.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల కార్యక్రమాలకు సంబంధించిన సర్వేలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు పరిశీలించారు. అడవిశ్రీరాంపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డు పథకాల జాబితా వివరాలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అన్నారు.రేషన్ కార్డుకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్,ఎంపీడీవో సురేష్,ఎంపీవో గోవర్దన్,మండల వ్యవసాయ అధికారి అనూష, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు మరువరానివి

## - మాజీ టిడిపి నేత నల్లవెల్లి శంకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 18:** ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువరానివని మాజీ టిడిపి నేత నల్లవెల్లి శంకర్ అన్నారు .శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వన్ వరల్డ్ వన్ పీపుల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సేవకులు జ్యోతి ప్రజ్వలన పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకల అధ్యక్షత వహించగా జిల్లా బీసీ సంఘం నాయకులు నల్లవల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందా రెండు రూపాయల కిలో బియ్యం పట్వారి వ్యవస్థ రద్దు మండలాలు ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కన్వీనర్ ఈదునూరి ఆదినారాయణ ,చత్రపతి శివాజీ వ్యవస్థాపకులు జంగపల్లి శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నరసయ్య, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు తాటి పెల్లి శ్రీనివాస్, చిప్పకుర్తి కనకయ్య, మాజీ వార్డు నెంబర్ చిప్పకుర్తి లింగయ్య, శివలింగం, మొదలగువారు పాల్గొన్నారు .

### నేడు తిమ్మాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**- ప్రతీ కార్యకర్త తప్పకుండా హాజరవ్వాలి ఇట్లు**
**రావుల రమేష్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి**




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆద్వర్యంలో ఆదివారం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కెతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ మంత్రి గంగుల కమలాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుతో పాటు జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు హాజరవుతారని, కావున మండలంలోని ప్రతీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# మహిళల జీవన ప్రమాణాల అభివృద్ధిని మెరుగుపరచడమే కాంగ్రెస్ లక్ష్యం

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రాంగణ అభివృద్ధికి గతంలో చేపట్టిన పనుల ప్రగతిని తెలుసుకుని నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ప్రాంగణంలో గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కలను గమనించి జేసీబీ సహాయంతో వాటిని తొలగించే చర్యలు ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ......మహిళా ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా శిక్షణా కేంద్రాల అభివృద్ధితోపాటు



మహిళలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడతామని,ఈ ప్రాంగణం ఒక నూతన ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా అవతరించేందుకు మహిళల శిక్షణ, వారి జీవన ప్రమాణాల అభివృద్ధిని మెరుగుపరచడమే లక్ష్యంగా అనేక చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు కుంట రాజేందర్ రెడ్డి,పులి కృష్ణ, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, పోలు రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం

## - ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** సింగరేణి ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని ఆర్జీ టు ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు.శనివారం సింగరేణి సంస్థ ఆర్జి-టు ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సింగరేణి వారు నిర్వహించారు.ఆర్జీ-టు ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా శనివారం రోజున పెంచికల్ పెట్ గ్రామములోని కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ-టు ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిదిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే



ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, పెంచికల్ పెట్ గ్రామ కార్యదర్శి మొల్మూరి తిరుపతి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల అభివృద్ధికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారు

## - పిఏసి చైర్మన్, అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి జనవరి 18 (ది క్రైమ్ న్యూస్):** తెలుగు ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్, వివేకానందనగర్ కాలనీ మెయిన్ రోడ్ లోనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి మేలు చేశారని, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి ఎంతో కృషి





చేశారనీ, విద్య, వైద్యం, ఉచిత బియ్యం పథకాలు ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతో మేలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో దేవినేని ప్రసాద్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు సంజీవరెడ్డి చంద్రకాంత్ రావు, మేక శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, కుమార్, సాయికృష్ణ, రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, లింగం తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పురేందర్ రెడ్డి, ప్రసాద్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన జిఎం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18**: సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-టు రామగిరి మండలం సెంటినరీ కాలనీ జి.ఎం కార్యాలయంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల క్యాలెండర్ ను జిఎం నరేంద్ర సుధాకర్ రావు ఆవిష్కరించారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం2025 నూతన క్యాలెండర్ ను రామగుండం ఆర్జీ -త్రీ కార్యాలయంలో జిఎం నరేంద్ర సుధాకరరావు, ఎస్వో టు జిఎం, జి రఘుపతి, చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో కార్మికులకు అందరికీ లాభాలు చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యుడు ఇరుగురాల శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, శ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడు దేగల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

## - పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

## - బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్బాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసబ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్బాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన ఉడుత శివ మంథని పట్టణంలోని 13 వ వార్డు లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఉడుత శివ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# ఫెర్టిలైజర్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** మంథని పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఎరువుల బస్తాల లారీ ప్రమాదానికి గురి కావడం జరిగింది.ఈ సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ... మంథని నడి ఒడ్డున గల అంబేద్కర్ చౌరస్తాలో ఇలాంటి ప్రమాదం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగలేదని అన్నారు.పగటిపూట సమయంలో భారీ వాహనాలను పట్టణం లోపలికి ప్రవేశాలు కల్పించ వద్దని డిమాండ్ చేశారు.ఫెర్టిలైజర్ షాప్ యజమానులు గోదాములను పట్టణం బయట ఏర్పాటు చేసుకోవాలని కోరారు.గతంలో మున్సిపల్ అధికారులు నాలా పైకప్పు నిర్మాణాలను నాసిరకంగా చేపట్టడం వల్ల పైకప్పు నిర్మాణాలు కూలడంతో లారీ టైర్లు డ్రైనేజీలో ఇరుక్కుపోయాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం కట్టు దిట్టమని చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి మృతి



**ముత్తారం.జనవరి.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన బండ రామకృష్ణ (32) ఈ నెల 9 న పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన బండ లక్ష్మి-రాజమల్లుల చిన్న కుమారుడు బండ రామకృష్ణ పెంటింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడని తెలిపారు. కుటుంబ భారంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఉండగా తన భార్య మానసతో గొడవ జరిగి ఈ నెల 9న ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని భార్య మానసకు తెలుపగా తన కుటుంబ సభ్యులతో కలిసి మొదట మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం గోదావరిఖనికి,కరీనంగర్,అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటి నుండి చికిత్స పొందుతున్నా రామకృష్ణ శుక్రవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు. మృతుడి తల్లి బండ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపాడు.

## సి.ఎన్.సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు రామగుండం-త్రీ ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకర రావు, కొప్పుల విజయలక్ష్మీ-వెంకటేశ్వర్లు ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత-వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు.

ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని



వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహా స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు మరియు ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-వన్ ,టు ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి. హెచ్.గీతారాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలి లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీపాద ట్రస్ట్ ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తాం

### - శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** శ్రీపాద ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు అన్నారు. శనివారం శ్రీ పాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు శ్రీను బాబు అందజేశారు. శనివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థకు చెందిన రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి శ్రీపాద రావుస్మారకార్థం నిర్వహించారు. మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించగ టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది విజేతలు గా నిలిచిన అల్ రహీం టీమ్ బహుమతులు దుద్దిల్ల శ్రీను బాబు మొదటి బహుమతి 30016 రూపాయలు, రెండోవ బహుమతి 15016 క్రీడాకారుల బహుమతి ప్రదానం చేసారు .

-యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీను బాబు అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట చెంద్రయ్య,ఆరెల్లి కొమురయ్య గౌడ్,బర్ల శ్రీను,మోత్కూరు అవినాష్ గౌడ్,కాటం సత్యం,ముస్త్యాల శ్రీనివాస్, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్,కోట రవీందర్ రెడ్డి,కొప్పులు గణపతి,దాసరి శివ,తీగల సమ్మయ్య,బంకు మల్లేష్,బోగి సంజీవ్,మట్ట రాజకుమార్,గాజు రఘుపతి,అంజి,తదితరులు పాల్గొన్నారు.





# పొలిటికల్ పై ప్రెస్ విజయం

### - 50 పరుగుల తేడాతో ప్రెస్ జట్టు గెలుపు - ఉత్కంఠగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి18:** ఉత్కంఠ భరితంగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పొలిటికల్ జట్టుపై రామగిరి పాత్రికేయుల టీం 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఉదయం సెంటర్ నరి కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీనుబాబు పాల్గొని ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తోలుతా టాస్ గెలిచిన పొలిటికల్ టీం ఫిల్డింగ్ నీ ఎంచుకోగా, ఓపెనింగ్ నుండి పాత్రీకేయులు టీం పరుగుల వరదను పారించి, పొలిటికల్ టీం ఫీల్డర్లను పరుగులు పెట్టించారు. పాత్రికేయుల టీం మొత్తం 10 ఓవర్ లకు గాను 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ను ఆరంభించిన పొలిటికల్ జట్టు 10 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 66 పరుగులు తీశారు. బౌలింగ్లో పాత్రికేయల



జట్టుకు చెందిన నేరెళ్ల ప్రదీప్ నాలుగు వికెట్లు తీయాగ, మ్యాచ్ లో అత్యుత్తమ 56 పరుగులు తీసిన గాజు రఘుపతి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. గెలుపొందిన పాత్రికేయుల జట్టు క్రీడాకారులను ఈ సందర్భంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు అభినందించారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**ఎండపల్లి, జనవరి18(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట్ బస్టాండ్ సమీపంలో ఎన్ టి ఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఆర్యా వైశ్య పేద కుటుంబల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల రమేష్ గుప్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఎన్ టి ఆర్ చేసిన సేవలను కొనియాడారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎనలేని సేవలను అందించారాని ఈ సందర్బంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మోత్తుకూరి రవి, తనుగుల సత్యనారాయణ, ఆనందం, హరీష్, అశోక్, రామయ్య, లచ్చయ్య, రాహుల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత దుర్మరణం

### - ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి చంద్రారెడ్డి (55) దుర్మరణం చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకుని శోకసముద్రంలో మునిగిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి చంద్రారెడ్డి ఆకస్మిక మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సత్వరమే శవపంచనామా జరిపించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు.ప్రమాదస్థలి వద్ద ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వీరచంద్రారెడ్డి, తిరుపతి, నోముల అనిల్ తదితరులు ఉన్నారు.

## ధర్మారంలో పర్యటించి పలు కుటుంబాలకు పరామర్శ

### - చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



**ధర్మారం, జనవరి, 18 (ది క్రైమ్ న్యూస్ ):** ధర్మారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం రోజున ఏఎంసి మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్, దేవి రాజమల్లయ్య కుటుంబాలను పరామర్శించారు. రూప్ల నాయక్ తండ్రి రత్తనాయక్ 13న చనిపోగా విషయం తెలుసుకొని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి బంజరుపల్లి గ్రామంలో రత్త నాయక్ చిత్ర పటం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ధర్మారం మండల కేంద్రంలోనినమస్తే తెలంగాణ దినపత్రిక విలేఖరి దేవి రాజమల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్దార్థ్ ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొందగా వారి నివాసంలో సిద్దార్థ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం బ్లాక్ 2 కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి,సీనియర్ కాంగ్రెస్‌నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, గంధం మహిపాల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, ఒరెం చిరంజీవి, ఎండీ హఫీజ్,దేవి అకిల్, పొన్నం కృష్ణ, పొన్నవేని స్వామి,ఎండీ అష్ను, మాల సంఘం నాయకులు దేవి రాజలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు కలిసికట్టుగా అధిక ఉత్పత్తి సాధించాలి

### - ఆర్జీ-టు జి.ఎం బి.వెంకటయ్య



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** సింగరేణి సంస్థలో పనిచేసే ప్రతి కార్మికుడు కలిసికట్టుగా పని చేసి అధిక ఉత్పత్తి సాధించాలని ఆర్జీ-టు జి ఎం బండి వెంకటయ్య అన్నారు. శనివారంరామగుండం రెండవ డివిజన్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆర్జీ టు జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా ఆవిష్కరించబడినది . కార్మికులు ఐక్యతతో పని చేయాలని సింగరేణి మనుగడకు పాటుపడాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు హాజరైనారు. ఇట్టి కార్యక్రమం అర్జీ-టు ఉపాధ్యాయులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ.ఎస్.వో సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ధనంజయ, సివిల్ ఇంజనీర్ రాజు, అసోసియేషన్ సెంట్రల్ కమిటీ నాయకుడు ఇరుగూరాల శ్రీనివాస్, ఆర్జి-త్రీ ఉపాధ్యక్షులు బత్తుల శంకర్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు దేగల ప్రవీణ్, అసోసియేషన్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# అతి వేగం ప్రాణసంకటం...

## • జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు... • చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు.. • జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 18 (ది క్రైమ్ న్యూస్): మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటనలో తెలిపారు . రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారని అన్నారు.ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారిలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా, పరిమితికి మించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే అధికంగా ఉన్నారు.



### జాగ్రత్తలు పాటిస్తే......

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించు కోకూడదు.

### వినూత్నంగా ప్రచారం..

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలతో పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ఆర్టీసి డ్రైవర్లతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారికి జరిమానాల రూపంలో నగదు వసూలు చేసే అధికారులు ప్రస్తుతం ప్రజల్లో మార్పు రావడం కోసం వినూత్నంగా జరిమానాలకు బదులుగా హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు పూలు అందిస్తూ మార్పును కోరుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఓసిపి-టు రిలే ఏ కార్మికుల ఆధ్వర్యంలో

# నిత్యవసర సామాగ్రి పంపిణీ

## - మాజీ జడ్పీటీసీ జీవీఆర్ పిలుపుతో మానవత్వం చూపిన రిలే ఏ కార్మికులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారిది నిరుపేద కుటుంబం వారి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి భార్య లత కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితిని లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి ఇట్టి విషయాన్ని ఓసిపి-టు లో పనిచేస్తున్న ఎంపటి శశి కుమార్ కు క్లబ్ మెంబర్ మేకల మారుతి ద్వారా వివరించగా వారు వారి యొక్క మిత్రబృందంతో చర్చించి నిరుపేద కుటుంబానికి ఇలాగైనా సహాయం చేయాలని అందరు ఒక బృందంగా ఏర్పాటు చేసి ఏడు వేల విలువ గల నిత్యవసర వస్తువులను నడెం చందన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేల రూపాయలు పిల్లల దుస్తులు కోసం ఆర్థిక సహాయం ఒసీపీ టు, రిలే ఎ కార్మికులు ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విషయం చెప్పగానే స్పందించిన ఓసిపి-టు రిలే ఏ కార్మికులకు లయన్స్ క్లబ్ తరుపున మా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు చేసిన ఈ సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, బిరం సంజీవ్, మద్రి సంతోష్, పిడుగు సురేష్, దోమ రమేష్ , ఇందురి భాస్కర్ రావు, అనవెన శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.




# బదిలీపై వెళుతున్న రవి కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 18:** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో రెండున్నర సంవత్సరాల పాటు ఆఫీసు సూపరింటెండ్ గా పనిచేసి హైద్రాబాద్ యూనివర్శిటీకి బదిలీపై వెళుతున్న రవి కుమార్ ను శనివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గజమాల, జ్ఞాపికలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కళాశాలలోని అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు రవికుమార్ ను ఘనంగా సత్కరించారు. వివాదరహితుడుగా పేరొందిన రవి కుమార్ సేవలను ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి కొనియాడారు. బదిలీపై వేళ్ళుతున్న తాను మంథని కళాశాలకు సంబందించిన యూనివర్శిటీ స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని రవికుమార్ అన్నారు. కళాశాలను వదిలీ వెళు తుంటే కుటుంబ సభ్యులను కోల్పోతున్నట్టుగా ఉందనే బాధను రవి కుమార్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సతీష్ కుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, ఏఆర్ కిషన్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, పరిపాలనాదికారి సుమన్, మెస్ కాంట్రాక్టర్ జక్కుల రామన్న, ఉద్యోగులు తదితరులు పాల్గోన్నారు.





## కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?

# ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్




కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌లు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

## పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..



అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది. మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## గుండెల్లో మంట ఎక్కువైందా..? అయితే, ఈ 5హెూం రెమెడీస్‌ని పాటించండి.!

గుండెల్లో మంట సమస్య జీర్ణవ్యవస్థకు సంబంధించినది. ఇది తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల మరింత తీవ్రమవుతుంది. దీనిని హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అని కూడా పిలుస్తారు. దీని కోసం అనేక రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. అయితే మీరు ఇంట్లో కొన్ని సహజ పద్ధతుల ద్వారా హార్ట్ బర్న్ సమస్యను వదిలించుకోవచ్చు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని హెూం రెమిడీస్తో మీరు గుండెల్లో మంట, అసౌకర్యాన్ని వదిలించుకోవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం. ఆపిల్ సైడర్ వెనిగర్- యాపిల్ సైడర్ వెనిగర్ హార్ట్ బర్న్ నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ రెండు టీస్పూన్లు ఒక గ్లాసు నీళ్లలో కలుపుకుని తాగితే ఎసిడిటీ తొలగిపోయి బరువు కూడా అదుపులో ఉంటుంది. లవంగం గుండెల్లో మంట విషయంలో లవంగాలు కూడా చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. మీరు కూడా ఆహారం జీర్ణం కాలేదనే సమస్యతో ఇబ్బంది పడుతున్నట్టయితే, రెండు లవంగాలను నోట్లో వేసుకుని చప్పరించవచ్చు. లవంగాల వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. అంతేకాకుండా నోటి దుర్వాసనను దూరం చేయడంలో కూడా ఇది చాలా మంచిది. సెలెరీ ఆకుల వినియోగం- మీరు గుండెల్లో మంటను వదిలించుకోవడానికి సెలెరీని(కొత్తిమీర వంటి ఆకుకూర) కూడా ఉపయోగించవచ్చు. దీన్ని ఒక గ్లాసు నీళ్లలో రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే తాగండి లేదా కషాయం చేసి కూడా తాగవచ్చు. ఈ రెండు పద్ధతులు మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తొలగిస్తాయి. కలబంద రసంఅజీర్ణం,గ్యాస్, అసిడిటీ నుండి ఉపశమనం అందించడంలో కూడా కలబంద రసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని కోసం మీరు దాని గుజ్జు నుండి రసం తయారు చేసితాగొచ్చు. ఇది మీజీవక్రియ రేటునుకూడా మెరుగుపరుస్తుంది. మజ్జిగ తాగాలిమజ్జిగ తీసుకోవడంవల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే అసిడిక్ ఎలిమెంట్స్ అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగిస్తాయి. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా మీ పొట్టను చల్లగా ఉంచుకోవచ్చు.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి

పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.



# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకోండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.





## సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

# జేసీ ప్రభాకర్ రెడ్డి పై మాధవి లత ఫిర్యాదు

సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.




# క్షమించండి సార్..

## సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు రూ. 105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.




# ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.



# సైఫ్ దాడి నిందితుడికి మాఫియాకు సంబంధం లేదు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన దుండగుడు ఇంకా పరారీలో ఉన్నాడు. అతని కోసం ముంబై పోలీసు శాఖకు చెందిన 30 బృందాలు ఇంకా గాలిస్తున్నాయి. సైఫ్‌పై దాడితో అండర్‌వరల్డ్‌కు లింకు లేదని ఆ రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. అటాకర్ ఎటువంటి క్రిమినల్ గ్యాంగ్‌కు పనిచేయడం లేదన్నారు. అసలు ఎవరి ఇంట్లోకి ఎంటర్ అయ్యాడన్న విషయంలో కూడా ఆ వ్యక్తికి క్లారిటీ ఉండకపోవచ్చు అని పోలీసులు తెలిపారు. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తరహాలో ఉన్న ఓ కార్పెంటర్‌ను అదుపులో తీసుకున్నారు పోలీసులు. బాంద్రా పోలీసు స్టేషన్లో అతన్ని విచారించిన తర్వాత రిలీజ్ చేశారు. ఖాన్‌పై జరిగిన అటాక్‌తో అతనికి సంబంధం లేదన్నాడు. ఈ కేసులో ఇప్పటి వరకు ఎవర్నీ అరెస్టు చేయలేదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి ఫోటో సీసీటీవీ ఫూటేజ్‌కు చిక్కింది. సైఫ్ అలీఖాన్ ఉండే సద్గురు శరన్ అపార్ట్‌మెంట్‌లోకి ఆ రోజు తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఓ వ్యక్తి ముఖానికి ఎరుపు రంగు స్కార్ఫ్ పెట్టుకుని మెట్ల మార్గంలో బిల్డింగ్ ఎక్కినట్లు పోలీసులు చెప్పారు. దొంగతనం చేయాలన్న ఉద్దేశంతోనే ఆ వ్యక్తి సైఫ్ ఇంట్లోకి ప్రవేశించినట్లు మహారాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ తెలిపారు. కత్తి దాడితో అండర్‌వరల్డ్ లింక్ లేదన్నాడు. ప్రస్తుతం సైఫ్ లీలావతి ఆస్పత్రిలో కోలుకుం టున్నాడు. మరో రెండుమూడు రోజుల్లో అతన్ని డిశ్చార్జ్ చేయనున్నారు.



## నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ

నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్.


Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com